అనువాదకథ

# హీనజన్మ

తమిళమూలం : జయకాంతన్

(జ్ఞానపీఠ అవార్డు గ్రహీత)

తెలుగు అనువాదం : జిల్లేళ్ళ బాలాజీ

"త్వరగా వచ్చెయ్... నువ్వు వచ్చాకే బాలుకు గంజి తాగించాలి" అని రంజితం వీధిమలుపు తిరిగేంతవరకూ చెబుతూనే ఉంది పంకజం.

పంకజానికి సుఖసంతోషాలతో బాటు ప్రేమాభిమానాలను కురిపించే భర్త ఉండీ ఏం లాభం? పుట్టుకతో సోకిన రోగం ఆమెను నిత్యరోగిని చేసింది. పెళ్ళై ఈ ఐదేళ్ళలో నలుగురు పిల్లల్ని కన్నది. గర్భాన ఓ శిశువు రూపుదిద్దుకోగానే చంకలోని బిడ్డ గుంతలోకి వెళ్ళేది... ఇలాగే ముగ్గురు బిడ్డలూ చని పోయారు. ప్రస్తుతం ఆమె ఏడు నెలల గర్భంతో ఉంది.

ఉన్నట్టుండి గతవారం చంటిబిడ్డ బాలుకు రెండు రోజులు జ్వరం పట్టుకుంది. మరుసటిరోజు నుదుటి మీద... ముఖంలోనూ అక్కడక్క డా ముత్యాలు కనిపించాయి. నాల్గవరోజు అవి పెద్దవయ్యాయి. వారం రోజుల్లో అమ్మోరుపోయనిచోటే లేనివిధంగా అవి ఒళ్ళంతా ప్రాకాయి.

పంకజానికీ ఆమె భర్త రాజారామన్‌కూ 'బిడ్డ బ్రతకడు' అన్న భావం బలపడిపోయింది. పంకజానికి లేచి తిరగడానికి వీల్లేని బలహీనత!... ఆమెకు టి.బి.యేమోనని డాక్టర్ సందేహిస్తున్నారు.


బాలు స్పృహ లేకుండా పడున్నాడు. వాణ్ణి బంగళా కాంపౌండ్ దగ్గరున్న అవుట్ హౌజ్‌లోని మంచంపై పడుకోబెట్టారు. వాడి సమీ పానికి కూడా పంకజం రాకూడదట! ఇది డాక్టర్ సలహా!!

బిడ్డను చూసుకోవడానికి రంజితాన్ని కుదుర్చుకున్నారు. తన కన్న బిడ్డను తానే దగ్గరుండి చూసుకోవాలని పంకజానికి ఎంత కోరిక ఉన్నా ఆమెకు అంత శక్తి మాత్రం లేదు. వైద్యశాస్త్రమూ, భర్తా అందుకు అనుమతించడంలేదు.

"ఇప్పుడు రంజితం లేదుగా, ఆమె వచ్చేంత వరకూ నేను వెళ్ళి చూసుకుంటే?..."

పంకజం గది తలుపు తీసుకొని...బాలు పడుకొను న్న ఇంట్లోకి వెళ్ళిం ది.

వేపాకు పడకపై ప్ర శాంతం గా నిద్రపోతున్నా డు



బాలు. మంచానికి దగ్గరగా ఉన్న స్టూలు మీద కూర్చొని బాలు ముఖంలోకి తదేకంగా చూసింది పంకజం.

సమయం ఒంటిగంటైంది.

ఇంకా రంజితం రాలేదు. పసివాడికి పంకజమే మందు ఇచ్చింది, గంజి తాగించింది. వేపాకు రెమ్మలతో విసురుతూ రంజితం రాక కోసం ఎదురు చూడసాగింది.

రంజితం ఇంకా రాలేదు. మూడు గంటలకు పంకజం భర్త రాజా రామన్ వచ్చాడు. పంకజం బాలు పక్కన కూర్చొని ఉండటం చూసి కంగారుపడ్డాడు.

"పంకజం, ఏంటిది? ఇక్కడికెందుకొచ్చావ్?"

"ఇంటికెళ్ళిన రంజితం ఇంకా రాలేదు! పసివాడికి గంజి ఎవరు తాగిస్తారు?, మందు ఎవరిస్తారు?.."

"సరే సరే... నువ్వు లోపలికెళ్ళు, నేను చూసుకుంటాను..." అని కోటూ, టై విప్పి ఆమె చేతికిచ్చి బాలుపక్కన కూర్చున్నాడు.

** ** **

రంజితం, శాంతా అక్కచెల్లెళ్ళు. చెల్లెలి గుడిసెలోనే శాంత కూడా ఉంటోంది. రంజితం మొగుడు మేస్త్రీ పని చేస్తాడు పెద్దదానిగా పుట్టి నా శాంతకు ఇంకా పెళ్ళి కాలేదు, కాదు కూడా!

శాంతకు వయస్సు పాతికేళ్ళపైనే ఉన్నా... ఆమె ఎదుగుదల పన్నెండేళ్ళతోటే ఆగిపోయింది. ముఖం ముదురు వయస్సునే చూపిస్తోంది.

ముడుతలు పడ్డ శరీరం... నాలుగడుగులకన్నా తక్కువ ఎత్తు... పాలిపోయిన చర్మం... తల వెంట్రుక లంతా రాలిపోయి, ఉన్న ఆ కాస్త వెం ట్రుకలూ కలిపి ఎలుకతోకలా వెనక వ్రే లాడుతూ...ముందు పండ్లు రెండూ పె దాల్ని చీల్చుకొని బయటికి కనిపిస్తూ... ఆమెను ఎవరూ మనువాడడానికి ముందు కు రాకపోవ డానికి ఈ అవలక్షణాలే కారణం. ఆమె సంపూర్ణ త్వాన్ని సంతరించుకోని మనిషి జాతి...హీనజన్మ!

గుడిసె బయట కూర్చొని చాటలో పోసిన బియ్యం లోంచి ఒడ్లు, రాళ్ళు, ఏరుతూ కూర్చొని ఉంది శాంత.

కొన్ని గంటలు ఓ చోట అలాగే కూర్చొని ఉండిపోవ టం, కూర్చున్నట్టుగానే నిద్రపోవటమూ ఆమెకు అలవాటే. రంజితా నికి తన అక్క అంటే ప్రాణం. శాంతకో... మనుషులంటేనే ప్రాణం! మనుషులేంటీ, కుక్కా... పిల్లీ కూడా ఆమె అవధిలేని ప్రేమకు పాత్రులవుతాయి. ఇంకా చెప్పాలంటే అవే ఆమె ప్రేమను అంగీక రించాయి. ఇతరులు ఆమెను చూస్తేనే అసహ్యించుకొని తప్పుకొని పారిపోతారు. ఇప్పుడు కూడా ఆమె పక్కన గజ్జిపట్టిన ఓ నల్ల కుక్కపిల్ల నిలబడి ప్రేమగా తోకను ఆడిస్తోంది. ఆమెకూ దానికీ మధ్య గొప్ప సాన్నిహిత్యం ఉంది.

సమయం ఐదు గంటలైనా రంజితం పనిలోకి వెళ్ళకపోవడాన్ని గమనించిన శాంత గుడిసెలోకి తొంగిచూసింది.



"రంజితం, నువ్వు పనిలోకి వెళ్ళలేదా?"

"లేదు! నేను వెళ్ళను!"

"ఏంటే, ఏమైందీ?"

"ఆ బిడ్డకు అమ్మోరు పోసుండాది... చూస్తేనే భయంగా ఉంది... స్... అబ్బా!" అంటూ ఒళ్ళు జలదరింపచేసింది రంజితం.

"ఎవరికి... బాలూకా?"

"డాక్టరొచ్చి, బయటుంది చూడూ- ఆ ఇంట్లోకి తీసుకెళ్ళి పడుకోబెట్టమని చెప్పారు. కన్నతల్లి కూడా దగ్గరకు పోకూడదట... నన్ను చూసుకోమన్నారు... ఇంటికి వెళ్ళి చెప్పి వస్తానని వచ్చేశాను. నేను వెళ్ళను తల్లీ, నాకు భయంగా ఉంది..." అంటూ తల ఆడించింది రంజితం.

"అరె... బిడ్డ ఎట్టా అవస్థ పడుతున్నాడో? కన్నతల్లి కూడా దగ్గరుండకుండా "ఎట్టా తపిస్తున్నాడో?" అని బాధపడింది శాంత.

ఆమెకు నవ్వుతున్న బాలు ముఖం కనిపించింది. వాడి లేత చేతులు ఆమె ముఖంపై తారాడుతున్నట్టు అనిపించింది.

"నేను వెళ్ళి బాలును చూసుకోనా?... ఒప్పుకుంటారా? ఆ అయ్యగారు ఏం అంటారో?..."

ఈ ఆలోచన రాగానే ఆమెకు ఆ పాత సంఘటన గుర్తుకొచ్చింది.

బాలును చూసుకునే 'ఆయా' పని ముందు శాంతకే దొరికింది.

మొదటిరోజు ఆమె పనిలోకి వెళ్ళినప్పుడు రాజారామన్ ఇంట్లో లేడు. పంకజం మాత్రమే ఉంది. ఆమె జీతం, పని చేయాల్సిన సమయమూ అన్నీ మాట్లాడింది.

పంకజం చెప్పిన మాటలేవీ శాంత చెవుల్లోకి ఎక్కలేదు. పంకజం ఒళ్ళో కూర్చుని తననే చూస్తూ బుగ్గలు సొట్టలు పడేలా నవ్వుతూ ఆహ్వానించిన ఆ చిన్నారితో మమేకమై... ఆమె చెప్పినదానికంతా తలాడించింది శాంత.

చిన్నారి శాంతవైపుకు మొగ్గాడు. శాంత బిడ్డను అందుకొని తన గుండెలకేసి అదుముకుంది.

అంతవరకూ బిడ్డను ఎత్తుకొని ఉండటంవల్ల అలసిపోయిన పంకజం, గదిలోకి వెళ్ళి మంచంపై పడుకుంది.

శాంత బాలును ఎత్తుకుని తోట అంతా తిప్పి... ఇల్లంతా తిరిగి సంతోషించింది. బొమ్మలనూ, ఆటవస్తువుల్నీ పెట్టుకొని బిడ్డతో ఆడుకుంది.

బిడ్డకు అన్నం పెడుతున్నప్పుడూ, కాళ్ళమీద పడుకోబెట్టుకుని బుజ్జగిస్తున్నప్పుడూ ఆ హీనజన్మకు కూడా జీవితం ధన్యమైపోయింది.

ఆ మధ్యాహ్నం ఊయలలో నిద్రిస్తున్న బిడ్డ 'ఆయా' అంటూ పిలుస్తూ మేలుకున్నాడు.

గోడకు ఆనుకుని కూర్చుని నిద్రలో జోగుతున్న శాంత తలపైకెత్తి చూసింది. ఊయల కొసల్ని పట్టుకొని తలను మాత్రం బయటకు చాపి ఆమెను పిలిచి నవ్విన బిడ్డ మొహం కనిపించగానే ఆమె మనసు పులకించిపోయింది. పరుగెత్తుకొచ్చి బిడ్డను అలాగే చేతులతో జవురుకుంది. బిడ్డను ఒళ్ళో కూర్చోబెట్టుకుని ముద్దులాడసాగింది.

"రంజితం, నువ్వు పనిలోకి వెళ్ళలేదా?"
"లేదు! నేను వెళ్ళను!"
"ఏంటే, ఏమైందీ?"
"ఆ బిడ్డకు అమ్మోరు పోసుండాది... చూస్తేనే భయంగా ఉంది... స్... అబ్బా!" అంటూ ఒళ్ళు జలదరింపచేసింది రంజితం.

జీవితాంతం ఇలాగే... ఓ బిడ్డను ముద్దులాడుతూ గడిపేస్తే?... ఆ అదృష్టం ఎవరికి దక్కుతుంది?... శాంతకు దక్కుతుంది. బాలు ఆమె ఒళ్ళోనే పెరుగుతాడు; బడికి వెళ్ళివస్తాడు; తర్వాత పెద్దవాడై ఆఫీసుకు వెళతాడు... అటు తర్వాత పెళ్ళి చేసుకొని, అతడూ ఓ బిడ్డను కని ఆమె ఒళ్ళోనే దోగాడనిస్తాడు...

ఓ తల్లికి కలిగే అర్థవంతమైన ఆలోచనల్లో ఆమె ఓలలాడసాగింది... హాల్లోని గోడమీద ఓ ఫోటో ఆమె కళ్ళకు అగుపించింది.

"బాలూ... వాళ్ళెవరూ?" ఫోటోను చూపించింది శాంత.

"అమ్మా నాన్న" చేతులు చరుస్తూ ఉత్సాహంగా అన్నాడు వాడు.

"అమ్మ మూతి ఎలా ఉంది?" అంది శాంత.

పిల్లాడు మొహాన్ని చిట్లించి ముక్కును పొంగించి చూపించాడు.

"చాలు... చాలు..." నవ్వింది శాంత. పిల్లాడూ నవ్వాడు.

"నాన్న మూతి ఎలా ఉంది?" మళ్ళీ ముఖాన్ని చిట్లించాడు బాలు. శాంత నవ్వింది.

"బాలు మూతి ఎలా ఉంది?"

కళ్ళను బాగా విప్పార్చి ముఖమంతా వికసింపచేసి చూపాడు బాలు.

"నా రాజా!" అంటూ పిల్లాణ్ణి హత్తుకుంది శాంత.

"ఆయా మూతి?"

ఇందాకా చేసినట్టే చేస్తూ శాంత మెడచుట్టూ చేతులేసి చెంపపై ముద్దు పెట్టాడు బాలు.

అప్పుడే ఆఫీసు నుండి వచ్చిన రాజారామన్ వాళ్ళవెనక వచ్చి నిలబడి- కొత్త 'ఆయా'... బాలూ... ఆడుకుంటూ ఉండటాన్ని నవ్వుతూ చూశాడు.

పిల్లాడు పెట్టిన ముద్దును స్వీకరించాక తన శాపం పటాపంచలైనట్టు ఆమె ఒళ్ళంతా పులకరించిపోయింది. పిల్లాడి ముఖాన్ని గుండెలకు హత్తుకుంటూ తానూ ముద్దుపెట్టింది శాంత.

రాజారామన్ అప్పుడే ఆమె ముఖాన్ని చూశాడు. ఆమె ముఖం అతడికి జుగుప్సను కలిగించింది. వాంతి వచ్చేలా కూడా అనిపించింది. తన బంగారుకొండ ఈ అసహ్యమైన స్త్రీ ఒళ్ళో కూర్చుని...

అతడు కళ్ళను చికిలిస్తూ వెనుదిరిగాడు. అప్పుడే ఆమె కూడా అతణ్ణి చూసింది. రాజారామన్ గబగబ తన భార్య ఉన్న గదిలోకి వెళ్ళాడు. పసివాడి ఏడుపూ, అల్లరి లేకపోవటంతో పంకజం ప్రశాంతంగా నిద్రపోతోంది.

"ఈ ఘోర వికారిని ఎవరు పట్టుకొచ్చారు?" అంటూ అరిచాడు.

పంకజం చటుక్కున మేలుకొంది.

"ఎవర్ని అంటున్నారు?"

"బిడ్డను చూసుకోవడానికి ఈ దయ్యమేనా మీకు దొరికింది.

"ఎవర్ని?... ఆయానా అంటున్నారు?"

"ఔను!... ఆయా అంట ఆయా.. ఖర్మ ఖర్మ.. చూడ్డానికి సహించటంలేదు.. బిడ్డ భయపళ్ళేదూ.. మొహం చూస్తేనే వాంతి వస్తోంది.."

"బిడ్డ ఏం భయపడలేదు... మీరే భయపడుతున్నారు నవ్వుతూ



పిల్లాడు పెట్టిన ముద్దును స్వీకరించాక తన శాపం పటాపంచలైనట్టు ఆమె ఒళ్ళంతా పులకరించిపోయింది. పిల్లాడి ముఖాన్ని గుండెలకు హత్తుకుంటూ తానూ ముద్దుపెట్టింది శాంత. రాజారామన్ అప్పుడే ఆమె ముఖాన్ని చూశాడు. ఆమె ముఖం అతడికి జుగుప్సను కలిగించింది. వాంతి వచ్చేలా కూడా అనిపించింది. తన బంగారుకొండ ఈ అసహ్యమైన స్త్రీ ఒళ్ళో కూర్చుని...

అంది పంకజం.

– బయట బిడ్డ ఏడుస్తున్న గొంతు వినిపించింది.

"ఆయా.. మ్...మ్... ఆయా... ఆ..." పసివాడు ఏడుస్తున్నాడు.

రాజారామన్ గదిలోంచి బయటికి పరుగెత్తుకొచ్చాడు.

బంగళా గేటును తీసుకుని బయటపడ్డ శాంత వీధిలో నడుచుకుంటూ వెళ్ళిపోతోంది. ఆ 'దెయ్యం' వెళుతున్నవైపు చేతులు చాచి ఏడుస్తున్నాడు బాలు.

రాజారామన్ పసివాణ్ణి ఎత్తుకొని ఆమె వెళుతున్నవైపే చూస్తూ నిలబడ్డాడు.

"నేనన్న మాటలు విందా? ఛీ! నేనేం మనిషిని?"

పసివాడు ఏడుస్తున్నాడు...

ఆ తర్వాత శాంత ఆ ఇంటి ఛాయలకే రాలేదు. మరుసటి రోజు నుండి ఆమె చెల్లెలు రంజితం బాలుకు ఆయా అయింది.

శాంతకు మళ్ళీ ఆ గజ్జికుక్కే తోడైంది.

చాటలోకి వంగి రాళ్ళేరుతున్న శాంత కళ్ళల్లో నీరు తిరిగింది. కన్నీటిని తుడుచుకొని లేచింది... గుడిసె వెనకవైపుకు వెళ్ళింది. ఆమెను అనుసరించి కుక్క కూడా పరుగెత్తింది. పసివాడి పక్కన కూర్చొని వేపరెమ్మలతో విసురుతున్నాడు రాజారామన్.

పసివాడు బాధను తట్టుకోలేక... ఏడ్వడానికి కూడా శక్తిలేక నీరసంగా ఏడుస్తున్నాడు.

తల్లి వద్ద ఉండడానికి వీల్లేని పరిస్థితిలో... నొప్పిని సహిస్తూ తపిస్తున్న తన బిడ్డ స్థితిని చూస్తుంటే రాజారామన్ కళ్ళలో నీరు తిరిగింది. చనిపోయిన పిల్లల భయంకర దృశ్యం పదేపదే కళ్ళ ముందు కదలాడసాగింది.

"ఛీ! డబ్బూ, సంపదా ఉండీ ఏం ప్రయోజనం?" అతడికి జీవితమే వ్యర్థమనిపించింది.

సమయం ఆరుగంటలైంది!

ఇంకా ఆయా రాలేదు.

బ్రతుకే చీకటైపోయినట్టు చేతుల్లో ముఖాన్ని దాచుకొని కూర్చొని ఉన్నాడు రాజారామన్.

చీకటి పడుతుండగా ఆమె వచ్చింది.

"అయ్యా!"

"ఎవరదీ?... వాకిలివద్ద మరుగ్గా నిలబడ్డదెవరూ? శాంతనా?' –" శాంతా!"

"అయ్యా... నేనేనయ్యా శాంతను వచ్చాను..."

ఆమె ఒళ్ళంతా పసుపు రాసుకొని... స్నానంచేసి, చక్కగా తల దువ్వుకొని... నుదుట తిలకం దిద్దుకొని... వీలైనంతగా తనను అలంకరించుకొని... తన కురూపితనాన్ని దాచడానికి ప్రయత్నిస్తూ, చిరునవ్వుతో దేన్నో అతనివద్ద యాచిస్తున్నట్టు నిలబడి ఉంది.

"బిడ్డకు ఒంట్లో బాగాలేదని ఇప్పుడే చెప్పింది రంజితం... దానికి భయంగా ఉందట... నా మనసు ఒప్పుకోలేదు. చూద్దామని వచ్చానయ్యా... మీరు కోప్పడకుండా ఉంటే... బిడ్డకు బాగయ్యేంతవరకూ నేనే చూసుకుంటానయ్యా?" ఆమె భయం భయంగా... ఏ సంబంధమూ లేనట్టు... మనస్సులో ఉన్నది చెప్పెయ్యాలన్నంత ఆశతో మాట్లాడింది.

మంచంపై పడున్న పసివాడు పక్కకు ఒత్తిగిల్లాడు లేచి మేల్కొని ఏడ్చాడు. శాంత లోపలికి పరుగెత్తుకెళ్ళి వాడి సమీపంలో నిలబడి విసరసాగింది. రాజారామన్ మళ్ళీ ముఖాన్ని చేతులమధ్య దాచుకున్నాడు.

"వాడు నీ బిడ్డ... వాడు నీ బిడ్డ"... అంటూ సణుక్కుంటూ బయటకు వెళ్ళిపోయాడు.

ఆ రాత్రంతా కంటిమీద కునుకు లేకుండా పసివాణ్ణి కాపాడింది శాంత. ఆ పసివాడి దగ్గరే ఉండి, తానే వాడి తల్లిలా సేవ చేయటం ద్వారా– జీవితమే ధన్యమైనట్టు తృప్తిపొందింది.

శాంత అవిశ్రాంత పర్యవేక్షణవల్లనూ, నిస్వార్థమైన సేవ వల్లనూ బాలు తొందరగా కోలుకున్నాడు. కన్నవాళ్ళ మనఃక్షోభా తీరింది.

పసివాడికి 'స్నానం' చెయ్యించాలనుకున్నారు.

పసివాడి ముఖమంతా అమ్మవారి గుర్తులతో నిండిపోయాయి. తన బంగారు కొండను చూసి ఎవరైనా– 'చూడ్డానికి సహించలేని క్రూర స్వరూపం; కుట్టిసైనాత్' –అంటూ ముఖం చిట్లిస్తారేమోనని ఆలోచన కలిగినపుడు రాజారామన్ మనసు కృంగిపోయేది.

శాంత కళ్ళకు బాలు అందంగానే కనిపించాడు. బిడ్డ బ్రతికాడు–

అదే మహాభాగ్యం- అనుకుని ఆమె పర వశురాలైంది.

సాయంత్రం శాంతకు తల భారంగా అనిపించింది. ఒళ్ళంతా నొప్పులు ప్రారంభ మయ్యాయి. రాత్రి జ్వరం వచ్చినట్టు అనిపించింది.

బంగ్లా కాంపౌండ్‌లో ఉన్న ఆ ఔట్ హౌజ్‌లో గోనెపట్టా పరుచుకుని... చీర కప్పుకుని పడుకుంది.

మరుసటిరోజు ఉదయం తొమ్మిది గంట లైనా శాంత ఇంటికి తిరిగి వెళ్ళలేదు.

తోటలో గాలి పీల్చుకోవడానికి వచ్చిన రాజారామన్ వరండాలో శాంత పడుకొని ఉండటం చూశాడు. దగ్గరకు వెళ్ళి-

"శాంతా... శాంతా..." అంటూ పిలిచాడు.

బదులు రాలేదు.

ముఖంపై మూసి ఉన్న వస్త్రాన్ని మెల్లగా తీశాడు.

ఆమె ముఖమంతా అమ్మవారి గుర్తులు మొలచినట్టున్నాయి. కనుబొమలు... పెదాలు వాచి... ఎర్రబారి... చూడగానే అతడి ఒళ్ళు జలదరించింది.

ఆమె మెల్లగా కళ్ళు తెరిచి ఏదో గొణి కింది.

'శాంతకు అమ్మవారు సోకింది' అని తె లిసిన వెంటనే పంకజం కూడా లేచి పరుగె త్తుకొచ్చింది.

"అయ్యో, మీరెందుకొచ్చారమ్మా... వెళ్ళం డమ్మా..." అంటూ శాంత అర్థించింది.



సాయంకాలం సుమారు నాలుగు గంటల సమయంలో ఆస్పత్రి నుండి శాంతను తీసుకెళ్ళడానికి- వ్యాన్ ఇంటి ముందుకొచ్చి నిలబడింది.
రాజారామనూ, పంకజమూ బయటికొచ్చి నిలబడ్డారు. రంజితం చీరకొంగును నోట్లో కుక్కుకుని ఏడ్వసాగింది. శాంత కాంపౌండ్ వద్దకు వచ్చి నిలబడింది.
ఎంత భయంకరమైన రూపం!
రంజితం పరుగెత్తుకెళ్ళి ఆమెను పొదివి పట్టుకొని నడిపించుకుని వచ్చింది.

డాక్టర్ వచ్చాడు; డాక్టర్‌ను చూసి పంకజం గదిలోకి వెళ్ళిపోయిం ది. డాక్టర్ శాంతకు మందులు ఇచ్చాడు. ఆమె డాక్టర్‌ను వేడుకుంది.

"అయ్యా... నేను ఆస్పత్రికి వెళ్ళిపోతానండీ... అందుకు ఏర్పాటు చెయ్యండీ..."

"వద్దు శాంతా వద్దు..." అని రాజారామన్ అడ్డుపడ్డాడు.

"మిస్టర్ రాజారామన్, ఆ అమ్మాయి అంటున్నదే కరెక్ట్! ఆరోగ్యం కుదుటపడాలంటే ఆస్పత్రికి పంపటమే మంచిది!" అన్నాడు డాక్టర్.

ఆ తర్వాత రంజితానికి చెప్పి పంపటం జరిగింది.

"ఓ... నా తెలివిలేని అక్కా! నేనప్పుడే చెప్పాను! విన్నావు కావే..." అంటూ సణు క్కుంటూ పరుగెత్తుకొచ్చింది రంజితం.

రాజారామన్ ఆఫీసుకు సెలవు పెట్టాడు. రంజితమే శాంతను చూసుకుంది.

సాయంకాలం సుమారు నాలుగు గంటల సమయంలో ఆస్పత్రి నుండి శాంతను తీసుకెళ్ళడానికి- వ్యాన్ ఇంటి ముందుకొచ్చి నిలబడింది.

రాజారామనూ, పంకజమూ బయటికొచ్చి నిలబడ్డారు. రంజితం చీరకొంగును నోట్లో కుక్కుకుని ఏడ్వసాగింది. శాంత కాంపౌండ్‌వ ద్దకు వచ్చి నిలబడింది.

ఎంత భయంకరమైన రూపం!

రంజితం పరుగెత్తుకెళ్ళి ఆమెను పొదివి పట్టుకొని నడిపించుకుని వచ్చింది.

వ్యాన్ వద్దకు రాగానే శాంత ఒకసారి చుట్టూ చూసింది. ఆమెకు దగ్గరగా రాజా రామన్, రంజితం నిలబడున్నారు. వ్యాన్ ఎక్కడానికి శాంత తటపటాయించింది, చూపు మరల్చింది.

"ఏం కావాలి శాంతా? ఏంకావాలి... సం దేహించకుండా అడుగు..." అన్నాడు రాజారామన్.

"బాలు... బాలును ఒకసారి చూసి..." ఆమె గొంతు జీరబోయింది. కళ్ళు నీటితో నిండిపోయాయి.

"ఇదిగో... నీకు లేని బాలూనా!" అంటూ లోపలికి పరుగెత్తాడు.

పీక్కుపోయిన బుగ్గలతో... పీలగా ఉన్న పసివాణ్ణి చేతులమీద తీసుకొచ్చి నిల బడ్డాడు.

"బాలూ..."

"ఆయా..." అంటూ పిల్లాడు నవ్వాడు.

"బాలూ, నాన్న మూతి ఎలా ఉంటుంది?"

పిల్లాడు ముఖాన్ని చికిలించి చూపిం చాడు.

"అమ్మ మూతి?"

ఈ మారు మరోలా చూపించాడు.

"బాలు మూతి ఎలా ఉంటుంది?"

కళ్ళు విప్పార్చుకుని నవ్వాడు వాడు.

"ఆయమ్మ మూతీ?"

నవ్వుతూ ఆమె చెంపపై ముద్దు పెట్టాడు ఆ పసివాడు. అమ్మవారి ముత్యాలతో నిం డిన ముఖాన్ని మూసుకొని తప్పుకుంది శాంత.

"రంజితం, బిడ్డను జాగ్రత్తగా చూసుకో! నేను వెళ్ళొస్తానయ్యా... వస్తానమ్మా..." అంటూ చేతులు జోడించి నమస్కరించింది.

"వెళ్ళిరా!" అంది పంకజం. ఆమె పెదాలు వణికాయి. దుఃఖం మళ్ళీ పొంగుకొచ్చింది.

ఆస్పత్రి వ్యాన్ ఆమెను ఎక్కించుకొని ముందుకు కదిలింది. వ్యాన్ కనుమరుగయ్యేంతవరకూ వాళ్ళందరూ నడివీధిలోనే నిలబడ్డారు.

ఎక్కణ్ణించో పరుగెత్తుకొచ్చిన ఆ నల్లటి గజ్జికుక్క ఆ ఆస్పత్రి వ్యాన్ వెనకే పరుగు తీసింది. ●

